క్లుప్తంగా

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీహెచ్‌పీఎస్ నాయకులు

సూర్యాపేట : వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాల సమితి (వీహెచ్‌పీఎస్) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు అమలుచేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ గడ్డం ఖాసిం, జిల్లా అధ్యక్షుడు చింత సతీష్, కర్ల విజయరావు, రావి స్నేహలత చౌదరి, ఎండీ జహీర్ బాబా, పేరెల్లి బాబు, కటకం బ్రహ్మాచారి, కాలం శ్రీనివాసరావు, యమపంగు కొండల్, కొప్పుల కళింగ రెడ్డి, పేర్ల సోమయ్య యాదవ్, తిప్పర్తి భిక్షం, కొండ సైదులు, బొల్లికొండ వెంకన్న, మహిళా సీనియర్ నాయకురాలు చింత సైదమ్మ, నగేష్, పాండవుల లింగయ్య, బండి మల్లయ్య పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ



తిరుమలగిరిలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన విత్తనాలు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత పథకం కింద కంది సాగు చేసే రైతులకు 4 కేజీల విత్తనాల సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న, ఆర్డీఓ వేణు మాధవ రావు, డివిజన్ వ్యవసాయ సంచాలకుడు రమేష్, డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి బాసర త్రిపుల్ ఐటీలో సీటు సంపాదించిన విద్యార్థిని అనరాశి వైష్ణవిని సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దామర శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాల గుర్తింపు తేవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో త్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులను తానే స్వయంగా తన సొంత ఖర్చులతో కళాశాలలో చేర్పించుతానని అన్నారు.

సాంకేతికత వైపు అడుగులు

- రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అవగాహన
- ప్రతివారం రైతునేస్తం కార్యక్రమాలు
- శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు



అనాజిపురం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు

పెన్‌పహాడ్ : మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సమగ్ర సమాచారం అందించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని అనాజీపురం, పెన్‌పహాడ్, చీదెళ్ల గ్రామాల్లోని రైతువేదికల్లో దృశ్య శ్రవణ మాధ్యమాలను (ఆడియో–విజువల్ మీడియా) ఏర్పాటు చేసింది. దీని ద్వారా రైతులు నేరుగా నిపుణులు, శాస్త్రవేత్తల సలహాలను పొందే అవకాశం లభించింది. దాదాపు మూడు లక్షల రూపాయలకు పైగా వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలో బీఎస్ఎన్ఎల్, టీఎస్ స్వాన్ వంటి ప్రభుత్వ నెట్‌వర్క్‌లను వినియోగిస్తున్నారు. మండలంలోని ఈ మూడు రైతువేదికల్లో ప్రసార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. గత ప్రభుత్వం రైతుల సౌలభ్యం కోసం ప్రతి ఐదు క్లస్టర్‌లకు ఒకటి చొప్పున ఐదు రైతువేదికలను నిర్మించింది. ఇప్పుడు ఈ రైతువేదికల్లో ఏర్పాటు చేసిన టీవీల ద్వారా నేరుగా రైతులకు సూచనలు, సలహాలు అందించేందుకు ప్రసార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

'రైతు నేస్తం'తో సమగ్ర సమాచారం..

ఈ వినూత్న కార్యక్రమానికి 'రైతు నేస్తం' అని పేరు పెట్టారు. దీని ద్వారా వ్యవసాయం, ఉద్యానవనం, పట్టుపరిశ్రమ, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, నీటి పారుదల, పంటల సాగులో తెగులు నివారణ చర్యలు వంటి అనేక అంశాలపై నిపుణులు, శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు నేరుగా ప్రసారం చేయబడుతున్నాయి. ప్రతి మంగళవారం 'రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా రైతులు రైతువేదికల్లో ఏర్పాటు చేసిన టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించవచ్చు. అంతేకాకుండా, ఈ ప్రసారాల్లో రైతులకు వారు ఎదుర్కొంటున్న సందేహాలను, అనుమానాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా కల్పించారు. రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో పాల్గొని తమ ప్రశ్నలకు సమాధానాలు పొందవచ్చు. ప్రతి వారం ఒక నిర్దిష్ట అంశంపై ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ చొరవ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన ఆవిష్కరణలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి వారం రైతు నేస్తం నిర్వహిస్తాం



రైతు వేదికల్లో ప్రతివారం రైతు నేస్తం నిర్వహిస్తారు. వీడియో కాన్ఫరెన్స్‌ల నిర్వహణ కోసం ప్రభుత్వం మండలానికి దృశ్య శ్రవణ మాధ్యమాలను సరఫరా చేసింది. రైతులకు తమ అనుమానాలను పరిష్కరించుకునేందుకు నేరుగా అధికారులు, శాస్త్రవేత్తలతో మాట్లాడే అవకాశం కల్పించారు. ఎలాంటి సూచనలు కావాలన్నా, ఇబ్బందులు ఉన్నా ఆయా సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుంది.

– అనిల్‌కుమార్, వ్యవసాయ అధికారి

నీటి శుద్ధిపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు నీటి శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేటఅర్బన్ : పట్టణ పరిధిలోని జీఆర్ వివేకావాణి హైస్కూల్ విద్యార్థులు సోమవారం జమ్మిగడ్డలోని ఎస్‌టీపీ ప్లాంట్ మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నీటిని ఏ విధంగా శుద్ధి చేస్తుందో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, శాని టరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఇంజనీర్ శివప్రసాద్, కరస్పాండెంట్ జి.సంతోష్ శర్మ, ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

మొబైల్ అసోసియేషన్ దాతృత్వం అభినందనీయం



ఆర్థికసాయం అందజేస్తున్న వేణారెడ్డి

సూర్యాపేట : ఇటీవల మరణించిన గెండ్ల యాదగిరి కుటుంబానికి మొబైల్ వర్కర్స్, మొబైల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం మొబైల్ వర్కర్స్, మొబైల్ షాప్ అసోసియేషన్ నాయకులు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి చేతుల మీదుగా గెండ్ల యాదగిరి కుటుంబ సభ్యులకు రూ.1లక్ష 50వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌస్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సూరి, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



తుంగతుర్తి : వెంపటిలో లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

తుంగతుర్తి : తుంగతుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పరాల ముత్తయ్య, కాట్ల ఉపేందర్ కుటుంబాలను, వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ తునికి సాయిలు గౌడ్ సతీమణి తునికి లక్ష్మమ్మ, మానాపురం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బానోతు సుధాకర్, రావులపల్లి మాజీ వార్డు మెంబర్ చింతకుంట్ల వీరన్న కుటుంబాలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, గుండగాని రాములు గౌడ్, మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, దొంగరి శ్రీనివాస్, బెడిద రాములు, లాకావత్ దశరథ తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

సూర్యాపేట : సూర్యాపేట మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దండ సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆమె మృతదేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, ఉప్పల ఆనంద్, బైరు వెంకన్న, పుట్ట పుల్లారెడ్డి, ముదిరెడ్డి అనీల్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : 2022 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కుటుంబ పెద్ద భర్త లేదా భార్య మరణించినా ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం పొందుటకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్)కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ టి. గోపి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎఫ్‌బీఎస్ ద్వారా ఆ కుటుంబానికి రూ. 20వేలు ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. వివరాలకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం



పస్తాలలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు

నాగారం : త్యాగానికి ప్రతీక అయిన మొహర్రంను సోమవారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి పెద్దశరగత్‌ను పురస్కరించుకొని పీర్ల కొట్టం ఎదుట అగ్నిగుండం ఏర్పాటు చేసి దానిచుట్టూ అలావ ఆట ఆడారు. అనంతరం తెల్లవారు జామునుంచి పీర్ల ఊరేగింపు నిర్వహించగా భక్తులు పీర్లకు కుడకలు, దట్టీలు కట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. మొహర్రం సందర్భంగా పలువురు భక్తులు విచిత్ర వేషధారణలతో ప్రజలను అలరించారు. అనంతరం రాత్రి పీర్లను కర్బలాకు తరలించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్



మాట్లాడుతున్న మిర్యాల సుధాకర్

సూర్యాపేట : లక్ష మంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట ఆధ్వర్యంలో పాఠశాలలు, జూనియర్ కళాశాలల స్థాయిలో యువ వికాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షుడు మిర్యాల సుధాకర్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రపంచంలో పోటీతత్వం పెరిగిందని, నైపుణ్యాలు పెంపొందించుకున్నవారే రాణించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట రీజియన్ యువ వికాస్ యూత్ లీడర్ స్కూల్ ఎడ్యుకేషన్ నూకల వెంకట రెడ్డి, జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండా లక్ష్మయ్య కోశాధికారి పాశం అనంతరావు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, హెల్త్ సూపర్వైజర్ జాన్ పాషా, అధ్యాపకులు రమేష్, చాంప్ల నరేష్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్‌కు సన్మానం



నాగారంలో బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్ మంజులను సన్మానిస్తున్న పోస్టల్ సిబ్బంది

నాగారం : నాగారం మండల సబ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న కుందూరు మంజులకు సూర్యాపేట పోస్టాఫీస్‌లో పబ్లిక్ రిలేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి రావడంతో సోమవారం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నాగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు ఆమెను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఆమె స్థానంలో నాగారం నూతన సబ్ పోస్ట్ మాస్టర్‌గా దేవాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు షేక్ జలాల్, స్వరూప, రమేష్, వెంకటయ్య, తేజశ్రీ, సౌమ్యలత, సుమన్, లింగమల్లు, యాకుబ్‌అలీ, కిషోర్, నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



పిల్లలమర్రిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తిరుమలగిరిలో..



ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలో..

సూర్యాపేట : ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలను సోమవారం పిల్లలమర్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకుడు, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ యాతకుల రాజన్న మాదిగ, రాష్ట్ర ఉద్యోగుల సంఘం కోశాధికారి చింత జాన్ విల్సన్ మాదిగ, చింతలపాటి చిన శ్రీరాములు మాదిగ, సూర్యాపేట మండల నాయకులు చింత వెంకన్న, బొజ్జ సుమన్, నక్కల సైదులు, సురేష్, సీహెచ్ అర్జున్, చెరుకుపల్లి ఉపేందర్, జగన్మోహన్, సీహెచ్ ఎల్లయ్య, సీహెచ్ చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి నరసింహ నాయుడు, కందుకూరి మల్లయ్య, పానగంటి శ్రీనువాస్, ఎర్రబెల్లి వెంకన్న, జేరిపోతుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగలు హాజరై జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, కనుకుంట్ల వెంకన్న మాదిగ, కళానిత గంట భిక్షపతి మాదిగ, మిరియాల చిన్ని మాదిగ, మాతంగి నాగయ్య మాదిగ, ములకలపల్లి ఈదయ్య మాదిగ, ములకలపల్లి త్రిమూర్తి మాదిగ, బచ్చలకూర నవీన్ మాదిగ, ములకలపల్లి వెంకన్న మాదిగ, గడ్డం మధు మాదిగ, ములకలపల్లి పవన్ మాదిగ, ములకలపల్లి వెంకన్న మాదిగ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీను మాదిగ, జిల్లా సీనియర్ నాయకుడు మిట్టగడుపుల పురుషోత్తం మాదిగ, మండల నాయకులు మిట్టగడుపుల సతీష్ మాదిగ, మాదిగ కళామండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ ఎర్ర అనుదీప్ మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి ఇన్‌చార్జ్ తడకమల్ల పరశురాం, కళామండలి మండల ఇన్‌చార్జ్ కొమ్ము ఆంజనేయులు, బొంకూరి నాగయ్య, కొండగడుపుల నవీన్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పాల్వాయి పరశురాములు, ఇరుగు కిరణ్, మండల అధ్యక్షుడు గంగాధరి లక్ష్మీకాంత్, ఇరుగు ముత్తయ్య, మనోజ్‌కుమార్, కొమ్ము పరమేష్, కొమ్ము రవీందర్, నాగరాజు, ఇరుగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాతకుల రాజన్న మాదిగ, కునుకుంట్ల వెంకన్న, బొడ్డు విజయ్, గంట భిక్షపతి, శివ, చెరుకుపల్లి కిరణ్ కుమార్, పడిదల గురువయ్య పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో..

సూర్యాపేట మాదిగ లీగల్ ఫెడరేషన్ (ఎంఎల్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు ఎదుట మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దపుకు మల్లయ్య, గోపి, అంజిబాబు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



తుంగతుర్తిలో జీఓ నంబర్ 282 ప్రతులను దహనం చేస్తున్న నాయకులు



పెన్‌పహాడ్‌లో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న నెమ్మాది వెంకటేశ్వర్లు, తదితరులు

సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునేంత వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సీఐటీయూ, ఏఐటీయూసీల సమావేశంలో మాట్లాడారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసి న పనిగంటల పెంపు జీఓ 282 ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందాల శంకర్ రెడ్డి, పోలోజు సైదులు పాల్గొన్నారు.

నూతనకల్ : 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యానాల వెంకట్‌రెడ్డి, లింగయ్య, మధు, సతీష్, ఏడుకొండలు పాల్గొన్నారు.

చివ్వెంల : ఈ నెల 9న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో హమాలీ, గ్రామ పంచాయతీ వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, ఇట్టమళ్ల స్టాలిన్, అమ్మయ్య, యేసు పాల్గొన్నారు.

మద్దిరాల : 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగెల్లి రామనర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీఓ నంబర్ 282ను కాపీలను దహనం చేశారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో రజతం



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

సూర్యాపేట : ఇటీవల హనుమకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి ట్రయథ్లాన్ అండర్ 14, 10, 12 సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భోగరాజు హరినాథ్ అండర్ 14 విభాగంలో రజత పతకం సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు, సూర్యాపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. రజత పతకం సాధించిన క్రీడాకారుడిని సోమవారం పిల్లలమర్రి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అనంతరం కోచ్ చెరుకు వెంకటేష్‌ను సన్మానించారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

అర్వపల్లి : ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని, ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి నిరవధిక సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ టీవీఏసీ–జేఏసీ ఆధ్వర్యంలో అర్వపల్లి సబ్‌స్టేషన్‌లో సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎండీ హబీబ్, సైదుల రాములు, కోడూరు నాగయ్య, పిచ్చయ్య, పరమేష్, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత



నాగారం : మృతుడు అవిలయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కడియం పరమేశ్వర్

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, హైకోర్టు అడ్వకేట్ కడియం పరమేశ్వర్ సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 50కేజీల బియ్యం, రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, కన్నెబోయిన వెంకన్న, గద్దల సైదులు, పాల్వాయి పరశురాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన పెండెల వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో సోమవారం మృతుడి కుటుంబాన్ని జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సూరారపు వెంకటాద్రి, గంగదెరి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరారెడ్డి, సైదులు, శ్రీను, శ్రీరాములు, సురేష్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ రమేష్‌కు నివాళి

అర్వపల్లి : పర్సాయపల్లికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రనర్సయ్య కుమారుడు, ప్రొఫెసర్ పందిరి రమేష్ గుండెపోటుతో మరణించగా సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డిలు కూడా వేర్వేరుగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, కొప్పుల భరత్‌రెడ్డి, మిర్యాల వెంకన్న ఉన్నారు.

పొలిటికల్ సైన్స్‌లో గోల్డ్‌మెడల్



గోల్డ్‌మెడల్‌తో ఫరీద్

నాగారం : మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన షేక్ ఫరీద్ కాకతీయ విశ్వ విద్యాలయంలో ఎంఏ పొలిటికల్ సైన్స్ విభాగంగా గ్రూప్ టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ అందుకున్నారు. సోమవారం వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 23వ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్, ప్రసంశాపత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫరీద్‌ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

అందుబాటులో యూరియా

చివ్వెంల : చివ్వెంల మండల కేంద్రంతోపాటు వట్టిఖమ్మంపహాడ్, బి.చందుపట్ల గ్రామాల్లోని పీఏసీఎస్ కార్యాలయాల్లో 142 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఏఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం యూరియా స్టాకును పరిశీలించి మాట్లాడారు. అవసరమైన రైతులు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.